క్లుప్తంగా

విజ్ఞాన కేంద్రం ఏర్పాటు



దేవరుప్పుల : మండలంలోని ధర్మాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రం (గ్రంథాలయం)ను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పుస్తక పఠనం ద్వారానే జ్ఞాపకశక్తి పటిష్టంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, యూత్ నాయకులు ఎడేల్లి రాము, యూత్ అధ్యక్షుడు ఎడేల్లి ప్రశాంత్, దొపటి ఉదయ్, అభిరామ్ విష్ణు, వినయ్, వంగాల సిద్దు, దొపటి ప్రవీణ్, ఏదుల కిరణ్, వంగాల బాబు, దొపటి మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు

అంబేడ్కర్ మనవడిని కలిసిన ఇందిర



స్టేషన్‌ఘన్‌పూర్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మనవడు ప్రకాష్ అంబేడ్కర్‌ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర శుక్రవారం ముంబైలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



పాలకుర్తి : ఎమ్మెల్యేగా ఎన్నికైన యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పులి గణేష్ ఎమ్మెల్యేను కలిశారు. మండల అధ్యక్షుడు గిరగాని కుమార్, సురేష్ నాయక్,, సునీల్ రెడ్డి, దేశగాని నాగరాజు, యాకూబ్ నాయక్, వీర్యా ఉన్నారు.

దేవరుప్పుల : పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన, ఉస్మానియా జేఏసీ నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో వారిద్దరిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో తీసుకోవాల్సిన అభివృద్ధి పనులపై చర్చించినట్టు పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం



బచ్చన్నపేట : రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు ఉండవని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చల్లా ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించారు. అనంతరం మాట్లాడుతూ..ఠాక్రే సలహాలు, సూచనలతో రాష్ట్రంలో అధికారాన్ని సాధించామన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆరు గ్యారంటీ కార్డులలో రెండింటిపై తొలి సంతకాన్ని చేశారని తెలిపారు.దేశంలో అన్ని రాష్ట్రాలకు ధీటుగా సమర్థవంతమైన, సుస్థిర పాలనను సీఎం రేవంత్‌రెడ్డి అందిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా నూతన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

దుర్గామాతకు మొక్కులు



కొడకండ్ల : పాలకుర్తి ఎమ్మెల్యేగా మామిడాల యశస్వినిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం పట్ల శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్‌రోజా దంపతులు గిరిజన నాయకులతో కలిసి చెరువు ముందు తండా దుర్గామాతకు మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో నాయకులు రవి, యాకూబ్, సర్వన్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

కాజీపేట రూరల్: నల్గొండ మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన పల్లందాసు మంజుల (35) అనే దళిత మహిళను అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిలువేరు విజయభాస్కర్ డిమాండ్ చేశారు. కాజీపేట బాపూజీనగర్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత మహిళలపై దారుణమైన సంఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిందితులు యథేచ్ఛగా తిరుగుతున్నారని వాపోయారు. సమావేశంలో భూషపాక శ్రీనివాస్, సదరం మహేష్, నర్మెట్ట వేణు, కటూకురి శ్రీనివాస్, పోకల చంద్రశేఖర్, మల్లేష్‌కుమార్, జానీ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతాలు



బచ్చన్నపేట: సత్యనారాయణ వ్రతం చేస్తున్న భక్తులు



రఘునాథపల్లి: గోపూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జమున, మహిళలు

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని శివభక్త మార్కండేయస్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలువురు జంటలు కూర్చొని వ్రతాలను ఆచరించారు. ఆలయ పూజారి ఆనంద్ సత్యనారాయణ వ్రత కథను భక్తులకు వివరించారు. మానవులు సత్యనారాయణ వ్రత మహాత్యం తెలుసుకుంటే తప్పక వ్రతాలను ఆచరిస్తారని అన్నారు. వార్డు సభ్యుడు గోలి బుచ్చిరాజు, మహిళలు ఘనపురం కవిత, అండాలు, లలిత , రజిత తదితరురు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు

రఘునాథపల్లి : మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య మహిళా కౌన్సిలర్లతో కలిసి కుంకుమ పూజ, గోపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. అనంతరం ఉసిరి చెట్టుకింద భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు లగిశెట్టి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వారంలో మూడుసార్లు కాలింది

- జీడికల్ ఆలయానికి, వ్యవసాయానికి ఒకటే ట్రాన్స్‌ఫార్మర్



ఆలయ సమీపంలో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్

లింగాలఘణపురం : మండలంలోని జీడికల్ వీరాచల రామచంద్రస్వామి ఆలయ సమీపంలోని 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ జాతర సమయంలో వారం రోజుల్లోనే మూడుసార్లు కాలిపోవడంతో భక్తులకు నీటి అసౌకర్యం ఏర్పడింది. గత నెల 27న మరమత్తులు చేయించగా 29న ఇంకోసారి మళ్లీ డిసెంబర్ 4న మరోసారి కాలిపోయింది. జీడికల్ ఆలయానికి నీటిని అందించే బోరుతో పాటు వ్యవసాయానికి సంబంధించి మరో నాలుగు విద్యుత్ కనెక్షన్లు ఈ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉన్నాయి. జాతర సమయంలో మూడుసార్లు కాలిపోవడంతో భక్తులకు నీటి వసతి కల్పించడంలో ఆలయ సిబ్బంది ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఆలయానికి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తే జాతర సమయంలో ఇబ్బందులు లేకుండా ఉంటాయని సిబ్బంది కోరుతున్నారు. ఈ విషయంపై ట్రాన్స్‌కో ఏఈ శంకరయ్యను వివరణ కోరగా వ్యవసాయ కనెక్షన్లు కూడా ఇదే ట్రాన్స్‌ఫార్మర్‌పై ఉండడం, ఆ బోరుబావుల మోటర్లు షాట్‌సర్క్యూట్ కావడంతో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని మోటర్లు సరి చేసుకోవాలని రైతులకు చెప్పినట్లు ఏఈ వివరించారు.

ఇసుక అక్రమ రవాణా చేయొద్దు



దాదాసాహెబ్ కాలనీ వద్ద దారికి అడ్డుగా కందకం తవ్వించిన కాంగ్రెస్ నాయకులు

దేవరుప్పుల : మండలంలోని వాగు పరివాహక ప్రాంతాల్లో ఇకపై ఇసుక అక్రమ రవాణ చేయొద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి హితవు పలికారు. శుక్రవారం మండల కేంద్రం పరిధి దాదాసాహెబ్ కాలనీ సమీపంలో ఉన్న వాగు నుంచి ఇసుకను ట్రాక్టర్లతో ఇతర మండలాలకు తరలించే ప్రక్రియకు చెక్‌పెట్టేలా దారికి అడ్డంగా కందకం తీసి ట్రాక్టర్లు పోకుండా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదిహేనేళ్ల నుంచి అభివృద్ధి పనుల పేరిట దేవరుప్పుల వాగు నుంచి దాదాసాహెబ్ కాలనీకి చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు అక్రమంగా ఇసుకను రాత్రి, పగలు తేడా లేకుండా ఇతర మండలాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ దందాకు బీఆర్ఎస్ వత్తాసు పలుకడంతో దాదాసాహెబ్ కాలనీకి చెందిన 50కుటుంబాలు కేవలం ఇసుక మాఫియాకు అలవాటు పడి జీవనం కొనసాగించడం విచారకరమన్నారు. భూగర్భ జలాలు పెంపొందేందుకు దోహదపడే ప్రకృతి సంపద ఇసుకను కాపాడుకునే దిశలో కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందన్నారు. ఇసుక అక్రమ నివారణ కోసం సంబంధిత పర్యవేక్షణ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, ప్రకాష్, పులిగిళ్ల వెంకన్న, తోటకూరి రమేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



సాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దేవరుప్పుల : మండలంలోని నీర్మాలకు చెందిన ఉందాటి ఉప్పలయ్య, పంగ పెద్దులు మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవీందర్‌రెడ్డి, వడ్లకొండ ప్రశాంత్, కుమార్, కాడబోయిన వెంకన్న, రవీందర్, తాళ్లపల్లి మహేష్, బండ పిచ్చిరెడ్డి, సింగారపు నర్సింగరావు, దండబోయిన మల్లేష్, మారబోయిన సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు హక్కులు కల్పించాలి



వేడుకల్లో పాల్గొన్న నవీన్, దివ్యాంగులు

పాలకుర్తి : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వారికి అవసరమైన అన్ని హక్కులు కల్పించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ మండల కార్యాలయంలో దివ్యాంగులు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ కేక్ కట్ చేసి దివ్యాంగులకు తినిపించారు. కార్యక్రమంలో పాము శ్రీనివాస్, పోశాలు వెంకన్న, రావుల సత్యనారాయణ, మంద ఎల్లయ్య, దిండిగాల వెంకన్న, మద్దికుంట్ల స్వామి, గుమ్మడిరాజుల మధు, చిట్యాల సంధ్యారాణి, జిలుకర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పరిశీలన



క్యాంపు కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కడియం శ్రీహరి తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్ : డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని స్థానిక శాసన సభ్యుడు కడియం శ్రీహరి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆర్‌డీఓ కార్యాలయంలో శ్రీహరి ఆర్‌అండ్‌బీ, పీఆర్, రెవెన్యూ శాఖ అధికారులతో మాట్లాడారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేపట్టాల్సిన పనుల గురించి సంబంధిత శాఖ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ వాసం రామ్మూర్తితో పాటు వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంపత్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం..

చిల్పూరు : గుండెపోటుతో మృతిచెందిన జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి కుటుంబానికి రాష్ట్ర పార్టీ పరంగా ఇచ్చిన హామీ మేరకు అండగా ఉంటామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని రాజవరం గ్రామంలోని సంపత్‌రెడ్డి కుటుంబ సభ్యులను శుక్రవారం కడియం శ్రీహరి, ఆయన కూతురు డాక్టర్ కావ్య, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య తండ్రి జయపాల్‌రెడ్డి, కుమారులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి లను పరామర్శించారు. అనంతరం నాయకులు సీహెచ్ నరేందర్ రెడ్డి, సర్పంచ్‌లు మామిడాల లింగారెడ్డి, మారేపల్లి తిరుమలకృష్ణ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ మారేపల్లి లలితశ్యాంకుమార్‌రెడ్డి, గజ్జెల దామోదర్, జనగాం యాదగిరి, కర్ణకంటి వెంకటేష్, రంగు రవి, యాకూబ్, మచ్చ రమేష్, పింటిలి పుల్లారెడ్డి, ఎడ్ల మహిపాల్, అసాద్ తదితరులతో కలిసి సంతాప సభ రోజు నిర్వహించే కార్యక్రమాలపై చర్చించారు.

'జ్యోతిబాపూలే ప్రజా భవన్' హర్షణీయం



విలేకరులతో మాట్లాడుతున్న విక్రంగౌడ్

కొడకండ్ల : ప్రగతి భవన్ పేరును మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌గా మార్చడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొమ్మగాని విక్రంగౌడ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అధికారం చేపట్టిన వెంటనే సీఎం ఎనుమల రేవంత్ రెడ్డి ప్రగతిభవన్ పేరు మార్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామమన్నారు. బీసీల అభ్యున్నతికి ప్రజాభవన్ వేదిక కావాలని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు తండ రమేష్‌గౌడ్, గిరగాని కార్తీక్‌గౌడ్, సైదులు, శ్రావణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ కేసుల ఎత్తివేత జీఓపై హర్షం

దేవరుప్పుల : తెలంగాణ సాధన ఉద్యమంలో కేసుల పాలైన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం విముక్తి కలిగించేలా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జీఓ జారీ చేయడం పట్ల ప్రత్యేక తెలంగాణ సాధన మండల ఉద్యమకారులు రెడ్డిరాజుల రమేష్, కాశబోయిన యాకన్న హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ సాధన పేరిట అధికారంలో రెండు పర్యాయాలు కొనసాగిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరించిన తరుణంలో రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సత్వరమే కేసుల ఎత్తివేతకు చర్యలు చేపట్టడంతో కృతజ్ఞతలు తెలిపారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలకు తరలిరండి

దేవరుప్పుల : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నేడు (శనివారం)తెలంగాణ ప్రజాస్వామిక పరిపాలన కోసం కంకణబద్ధులైన ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి తెలిపారు. జన్మదిన కానుకగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అవకాశం కల్పించే కార్యక్రమ విజయవంతం కోసం విధిగా ఆయా గ్రామాల పార్టీ బాధ్యులు, మండల నాయకులు హాజరు కావాలని కోరారు.

'భాగ్యలక్ష్మికి జెడ్పీ చైర్‌పర్సన్ పదవి ఇవ్వొద్దు'

జనగామ రూరల్ : బచ్చన్నపేట మండలానికి చెందిన జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మికి జెడ్పీ చైర్ పర్సన్ పదవి ఇవ్వొద్దని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్ శుక్రవారం కలెక్టర్ శివలింగయ్యకు, జెడ్పీ సీఈఓ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పాగాల సంపత్‌రెడ్డి స్థానంలో నేరచరిత్ర కలిగిన భాగ్యలక్ష్మికి జెడ్పీ చైర్ పర్సన్ పదవి సరికాదని ఆమె భర్త అంజయ్య భూతగాదాలో ఇప్పటికే పలు కేసులు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అన్నబోయిన రాజు, పర్వతం, నర్సింహులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా దర్బార్'లో సర్పంచ్‌పై ఫిర్యాదు



సర్పంచ్‌పై ప్రచురితమైన కథనాలను చూపుతున్న శ్రీనివాస్

రఘునాథపల్లి: స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్‌పై మండల కేంద్రానికి చెందిన శాడ శ్రీనివాస్, ఠాకూర్ గణేష్‌సింగ్ వేర్వేరుగా ప్రజా దర్బార్‌లో ఫిర్యాదు చేశారు. సర్పంచ్‌పై గతంలో ప్రచురితమైన కథనాలను శ్రీనివాస్ హైదరాబాద్‌లోని జ్యోతిరావుపూలే ప్రగతి భవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం చేపట్టిన ప్రజాదర్బార్ వద్ద ప్రదర్శించారు. సమస్యలపై అనేక ఫిర్యాదులు చేసినా జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

'కడియం వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి'



స్టేషన్‌ఘన్‌పూర్: నిరసన ర్యాలీ చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఘన్‌పూర్ జెడ్పీటీసీ మారపాక రవి డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలకు నిరసనగా డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నిరసన ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టి, కడియం ఖబడ్దార్, జై కాంగ్రెస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, నాయకులు నాగరబోయిన శ్రీరాములు, గుర్రం యాదగిరి, మంచాల ఎల్లయ్య, కొలిపాక సతీష్, అన్నెబోయిన బిక్షపతి, గుగులోతు అరుణ్‌లాల్, నీల శ్రీధర్, చింత జ్యోత్స్న, పద్మ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఐదేళ్ల సుస్థిర పాలన అందిస్తుంది

రఘునాథపల్లి : ఆరు నెలలు, ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది. కేసీఆర్ తిరిగి సీఎం అవుతారన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలపై జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఐదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిర పాలన అందిస్తుందని, కడియం మాట్లాడుతున్న తీరు ప్రజాతీర్పును అగౌరవపర్చడమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు కూల్చే సంస్కృతి లేదని, బీఆర్ఎస్‌లోనే చీలిక వస్తుందేమో చూసుకోవాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాసంపల్లి లింగాజీ, దిలీప్‌కుమార్, గాదె మహేందర్‌రెడ్డి, మేకల నరేందర్, మినుముల యాదవరెడ్డి, నీలం యువరాజ్, ఎంపీటీసీలు బానోత్ భిక్షపతినాయక్, రచ్చ సోమనాథ్, పేర్ని ఉషారవి, సర్పంచ్ హయత్‌అలీ, ఎండీ షబ్బీర్‌మియా, మంద రమేష్, జీడికంటి రాజ్‌కుమార్, కావటి భాస్కర్, ఇబ్రహీంపాషా, సుదర్శన్, కదారి రవి, ఉడుత గోపాల్ పాల్గొన్నారు.

చండిక అమ్మవారికి బంగారు పుస్తెల బహూకరణ



పుస్తెలు అందజేస్తున్న లక్ష్మన్న కుటుంబసభ్యులు

పాలకుర్తి టౌన్ : సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలోని చండిక అమ్మవారికి శుక్రవారం 14 గ్రాముల బంగారు పుస్తెలను ఆలయ ఉపప్రధానార్చకులు దేవగిరి లక్ష్మన్న కుటుంబ సభ్యులు బహూకరించినట్లు ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న తెలిపారు. బంగారు పుస్తెల విలువ సుమారు రూ.82 వేలు ఉంటుందని, శ్రీసుక్తి విధానేనా పూజ చేసి అమ్మవారికి అలంకరించినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై సామూహిక రుద్రాభిషేకం

మడికొండ: కార్తీకమాసంలో భాగంగా మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి శుక్రవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. రామాలయంలో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని అర్చకుల మంత్రోచ్ఛరణల మధ్య జరిపించారు. సాయంకాలం ఆకాశ దీపోత్సవం నిర్వహించి, ప్రదోషకాల రుద్రాభిషేకం, నీరాజన మంత్రపుష్పాలు, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషుభారతి, అర్చకులు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పొరుపల్లి సత్యనారాయణశర్మ, భక్తులు పాల్గొన్నారు.

శ్వేతార్కుడికి గోదావరి నది జలంతో అభిషేకం

కాజీపేట: కార్తీక మాసోత్సవం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో స్వామి వారికి గోదావరి నది జలంతో సహస్ర అభిషేకాలు నిర్వహించారు.

అధికారులు సహకరించాలి



బచ్చన్నపేట : ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి సంబంధిత శాఖ అధికారులు సహకరించాలని బచ్చన్నపేట-1 ఎంపీటీసీ నల్లగొని పుష్పబాలకిషన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం తర్వాత మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి మొదటి సంతకం చేశారన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కూడా అమలు చేస్తారని, ఇందిరమ్మ రాజ్యాన్ని చూడబోతున్నామని తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న తాటికొండ రాజయ్య

జఫర్‌గఢ్ : మండలంలోని తీగారం గ్రామ ఎంపీటీసీ గోనె సంధ్య-రాజేష్ దంపతుల కుమారుడు గోనె శివతేజ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కాగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పార్టీ బృందంతో కలసి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శివతేజ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, డైరెక్టర్లు తాటికాయల వరుణ్, రాజ్‌కుమార్, నాయకులు బానోత్ స్వామినాయక్ తదితరులు ఉన్నారు.

ప్రజాతీర్పును గౌరవిస్తాం..



సమావేశంలో మాట్లాడుతున్న రామోజీ

కొడకండ్ల : పాలకుర్తి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ అందరికీ అందుబాటులో ఉంటామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ముందంజలో నిలిపిన ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమి బాధాకరమన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, పార్టీ శ్రేణులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ జ్యోతి, మార్కెట్ చైర్మన్ రాము, అమరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, అభిమన్‌గాంధీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కోలుకోవాలని పూజలు

బచ్చన్నపేట : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని శుక్రవారం మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయంలో బీఆర్ఎస్ నేతలు పూజలు చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పడిగెల కరుణాకర్‌రెడ్డి, యువనేత కొత్తపల్లి శ్రీనివాస్‌గుప్తతో కలిసి అమ్మవారికి కొబ్బరి కాయలు కొట్టి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైన్‌షాపుల తరలింపుపై దృష్టి

జఫర్‌గఢ్ : మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల పక్కనే ఉన్న వైన్ షాపులను అక్కడి నుంచి తరలించేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కలెక్టర్ శివలింగయ్యతో పాటు సంబంధిత అధికారుల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు. ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన కడియం శ్రీహరికి స్థానిక యువకులు, గ్రామస్తులు బాలికల గురుకుల పాఠశాల పక్కనే వైన్‌షాపులు ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే వైన్ షాపులను అక్కడి నుంచి తరలించేలా చర్యలు చేపడుతానని హామీ ఇవ్వగా ఆ మేరకు కడియం శ్రీహరి సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి వైన్‌షాపుల యాజమానులతో మాట్లాడంతో నెల రోజుల్లోగా ఇక్కడి నుంచి వైన్‌షాపులు మరో చోటకు తరలిస్తామని హామీ ఇచ్చినట్లు వారు విలేకరులకు తెలిపారు.